తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | మంగళవారం | 28 - 04 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 8

# కవిత..మీ ఆస్తుల పంచాదిని..
# తెలంగాణ ప్రజలపై రుద్ది రాజకీయం చేయకు

- పెద్ద లీడర్ అన్న పేరు కోసమే పార్టీ పెట్టిన కవిత
- తెలంగాణ ప్రజలు మిమ్ములను నమ్మే పరిస్థితి లేదు
- సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు విరమించుకోవాలి

## టీపీసీసీ నాయకులు పర్రెపాటి యుగంధర్



**ప్రజావారధి/మోత్కూరు**

కేసీఆర్ కుటుంబంతో కవితకు ఉన్న ఆస్తుల పంచాదిని తెలంగాణ ప్రజలపై రుద్ది రాజకీయం చేయాలని చూస్తున్నారని, మీ రాజకీయాన్ని తెలంగాణ ప్రజలు సహించరని టీపీసీసీ నాయకులు పర్రెపాటి యుగంధర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఏర్పడిన ప్రతి రాజకీయ పార్టీ వెనక ఓ చారిత్రమ నేపథ్యం, త్యాగాల పోరాటం ఉందని, కవిత పార్టీ పెట్టడం వెనక లిక్కర్ కేసు, ఆ కేసుకు కుటుంబం సపోర్ట్ చేయలేదన్న కోపం తప్పతే ఏ నేపథ్యం ఉందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత ఏ త్యాగం చేసిందనో సీఎం కలలు కంటుందని, మీ అహంకారాన్ని, పదేళ్ల అధికారంలో చేసిన అరాచకాలను తెలంగాణ ప్రజలు మరిచిపోరన్నారు. పెద్ద లీడర్ అన్న పేరు కోసం మీడియాలో రాద్ధాంతం చేస్తూ పార్టీ పెట్టారని, ఆమెను, ఆ పార్టీని తెలంగాణ ప్రజలు పట్టించుకోరన్నారు. నేరెళ్ల బాధితుల విషయం చెప్తున్న కవిత.. తాను ఉద్యమ కారులను పోలీసుల బూట్లతో తొక్కించి వీడియో కాల్‌లో చూసిన విషయం ఎందుకు చెప్పడం లేదన్నారు. ప్రజాపాలన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిపై విద్వేషంతో కవిత చేసిన వ్యాఖ్యలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన చేస్తున్న రేవంత్ రెడ్డి కర్కోటకుడు అయితే రైతులు చనిపోయినా, కుక్కలు కరిచి చిన్నపిల్లలు చనిపోయినా, ప్రజలు చనిపోయినా కనీసం ఆ కుటుంబాలను పరామర్శించే సమయం కూడా ఇవ్వని నాటి ముఖ్యమంత్రి మీ నాన్న కేసీఆర్‌ను ఏ పదాలు, భాషతో తిట్టాలో చెప్పాలన్నారు. నీకు రావాల్సిన ఆస్తులేవో మీ నాన్న, అన్నను అడిగి తీసుకోవాలని, వారిపై కోపం తెలంగాణ ప్రజలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తూ ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. తెలంగాణలో రాజకీయం అంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత తప్ప రాజకీయ నాయకులే లేరన్నట్టుగా మీ ప్రవర్తన ఉందని, మిమ్ములను నమ్మినందుకే తెలంగాణ ప్రజలను నిండా ముంచారని, ఇకముందు ప్రజలు మిమ్ములను నమ్మే ప్రసక్తే లేదన్నారు. మీ స్వార్థ రాజకీయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మాత్రం చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.




# మోత్కూరులో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజావారధి/మోత్కూరు**

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం మోత్కూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను పాత బస్టాండ్‌లో పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ ఆవిర్భవించి 26 సంవత్సరాలైందని, కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో పోరాటాలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. పదేళ్లు సీఎంగా కేసీఆర్ రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించారని, రైతులు, ప్రజలు, మహిళలు, యువత అన్నివర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులతో తెలంగాణ రైతాంగానికి సాగునీటి కొరత లేకుండా చేశారన్నారు. పార్టీ బలోపేతం, రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, కౌన్సిలర్ నల్ల మధు, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు కొండా సోంమల్లు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమటీ జిల్లా సభ్యులు దాసరి తిరుమలేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, నాయకులు పానుగుల్ల విష్ణు, దబ్బెటి రమేష్, మంచె గోవర్ధన్, దబ్బటి శైలజ, కూరెళ్ల పరమేష్, అన్నందాసు విద్యాసాగర్, చేతరాశి వెంకన్న, చొల్లేటి నరేష్, బొడిగే శ్రీను, యశ్వంత్ చారి, నల్ల ప్రభాకర్, మొరిగాల వెంకన్న, మొరిగాల శ్రీను, జంగ సతీష్, పురుగుల రమేష్, బందెల శ్రీను, కూరెళ్ల రమేష్, దాసరి నరేష్, బుర్ర వెంకన్న, కూరెళ్ల నాగరాజు, చెడిపల్లి ఆనంద్, చుక్క అశోక్, పొన్నెబోయిన మత్స్యగిరి, జంగ శివ, కూరెళ్ల సైదులు, వర్రె రాములు, జటంగి పరశురాములు, జగిలపురం ఉప్పలయ్య, దాసరి నవీన్, మర్రి ఆనందం, గంగుల రాములు, తాటి లక్ష్మణ్ , కూరెళ్ల సురేష్, ఉప్పల రమేష్, కొమ్ము సైదులు, దాసరి ఎలందర్, కందుకూరి అజయ్, అవిశెట్టి మల్లయ్య, కూరెళ్ల సతీష్, బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాగిబావిలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో 2001లో ఏర్పడిన టీఆర్ఎస్ 25 ఏళ్లు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని, 25 ఏళ్ల కాలంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించారని, ప్రజల ఆశీస్సులతో పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రం కోసం, ప్రజల కోసం కేసీఆర్ ఎంతో చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వ్యక్తిగత సహాయకులు బసిరెడ్డి



ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ మెండు శ్రీవాణిచంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పసునూరి సత్తిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పనకబండలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు లోతుకుంట స్వామి పార్టీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బత్తిని తిరుమలేష్, బత్తిని హనుమంతు, నాయకులు బత్తిని మహేష్, బత్తిని సుదర్శన్, పొన్నెబోయిన మత్స్యగిరి, నల్లబోగుల సతీష్, లోతుకుంట మత్స్యగిరి, పొన్నెబోయిన నర్సయ్య, బత్తిని అంజయ్య, లోతుకుంట ఉపేందర్, బొటిక నర్సింహ, బత్తిని సోమయ్య, గంధమాల కిష్టయ్య, లోతుకుంట లచ్చయ్య, ఎండి.అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
28 - 04 - 2026

# పాలడుగు పాఠశాలలో విద్యార్థులకు వేసవి శిక్షణ





ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం పాలడుగు గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. శిక్షణ శిబిరాన్ని సోమవారం కాంప్లెక్స్ హెచ్ఎం డి.అరవిందరాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వేసవిలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని, శిక్షణ శిబిరంలో విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించి వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయాలన్నారు. జూన్ 2 వరకు 40 రోజులు విద్యార్థులకు ఈ శిక్షణ శిబిరంలో ఆర్ట్ క్రాఫ్ట్, నృత్యం, చిత్రలేకణం, చెస్, గానం, మేధోమదన కృత్యాలు, వేదిక్ మాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కథలు, కళలు, నైతిక విలువల పెంపుదల తదితర అంశాలపై శిక్షణ




ఇస్తున్నామని, గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ పాల్గొనవచ్చని స్కూల్ హెచ్ఎం యెరెడ్ల కమలాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంతటి భగవంతు, ఏఎంసీ చైర్మన్ శైలజ, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంతు, రాజకుమార్, దత్తప్పగూడెం హెచ్ఎం శ్రీదేవి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు వెంకటగిరి, రాములు, ప్రవీన్ విజయ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



# పాటిమట్లలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు బండి రాజు పార్టీ జెండా ఎగరేశారు. ఈ సందర్భంగా మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన బూడిద ప్రవీణ్ బీఆర్ఎస్‌లో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రచ్చ సంజీవ రెడ్డి, దండెబోయిన మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు గనగాని రాజేష్, మాజీ అధ్యక్షుడు దొండ పవన్, గనగాని యాదగిరి, బండ స్వరూప, కురిమేటి అంజయ్య, కురిమేటి యాదయ్య, దండెబోయిన మధు, కురిమేటి గోవర్ధన్, గిరగాని రాజు, కురిమేటి నరేందర్, దొండ సత్తయ్య, దొండ దశరథ, దొండ అశోక్, కురిమేటి సుమన్, కురిమేటి రాజు, కురిమేటి చంద్రయ్య, కురిమేటి చింటూ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
28 - 04 - 2026




# రూట్ ఒకటే..ఛార్జీలే వేరు

## అధిక ఛార్జీల వసూలుపై ఆర్టీసీపై ప్రయాణికుల ఆగ్రహం




**ప్రజావారధి/మోత్కూరు**

ఒకే రూట్‌లో వచ్చే ఆర్టీసీ బస్సులు రెండు రకాలుగా వేర్వేరు ఛార్జీలు వసూలు చేయడంపై ప్రయాణికులు ఆర్టీసీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్స్ ప్రెస్ బస్సులో కంటే ఆర్డీనరీ బస్సు ఛార్జీలే ఎక్కువగా ఉన్నాయని మండిపడుతున్నారు. ఒకే రూట్‌లో వెళ్లి వస్తున్న రెండు డిపోలకు చెందిన బస్సుల్లో ఒక బస్సులో ఏ రీతిన, మరో బస్సులో మరో విధంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు తెలిపారు. మహబూబాబాద్ డిపో ఎక్స్ ప్రెస్‌లో ఎక్కిన ప్రయాణికుడికి పాటిమట్ల ఎక్స్ రోడ్డు నుంచి భువనగిరి వరకు రూ.80 ఛార్జీ తీసుకోగా, తిరుగు ప్రయాణంలో యాదగిరిగుట్ట డిపో ఆర్డినరీ పల్లె వెలుగు బస్సు ఎక్కగా అందులో భువనగిరి నుంచి పాటిమట్ల ఎక్స్ రోడ్డు వరకు రూ.90 తీసుకున్నారని తెలిపారు. సదరు ప్రయాణికుడు ఇదేమిటని ప్రశ్నించగా ఛార్జీలు స్టేజీలవారీగా టికెట్ మిషన్‌లో ఆన్‌లైన్ ఫీడింగ్ చేసి ఉంటాయని, మా చేతుల్లో ఏం లేదని కండక్టర్ సమాధానం చెప్పారని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో డిపోకో రేటు ఎలా వసూలు చేస్తారని, ఎక్స్ ప్రెస్, ఆర్డినరీ తేడా ఉండదా అని, బోర్డు మార్చి ఎక్స్ ఎక్స్‌ప్రెస్ అని బోర్డు పెడితే సరిపోతుందా అని ప్రశ్నించారు. వేర్వేరు డిపోల బస్సుల్లో ఇలా ఇష్టం వచ్చిన ఛార్జీలు వసూలు చేయకుండా ఆర్టీసీ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
28 - 04 - 2026

## అర్హులైన పేదలందరికీ

# ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు ఇవ్వాలి

### సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు




ప్రజావారధి/మోత్కూరు

రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, పెంక్షన్లు ఇవ్వాలని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుబాటలో భాగంగా గ్రామాల్లో అనేక సమస్యలు గుర్తించామని, పాటిమట్లలో ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న చల్లోనిబావి, కుమ్మరిబావికి రక్షణ గోడ నిర్మించాలని, సదర్శాపురం-పాటిమట్ల మధ్య బృందావన్ కాల్వపై కల్వర్ట్ నిర్మించాలని, స్మశానవాటికలో నీటి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, రైతువేదికలో కనీస వసతులు కల్పించాలని కోరారు. దత్తప్పగూడెం నుండి ముశిపట్ల, ఆరెగూడెం మీదుగా మోత్కూర్ వరకు బీటి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని, పాలడుగు గ్రామంలో వర్షకాలంలో జిట్టొనికుంట నీరు కలుషితం అవుతుందని, జిట్టొనికుంట మంచినీటి బావికి రింగులు వేయించాలని కోరారు. రాగిబావి గ్రామపంచాయితీకి నూతన భవనం నిర్మించాలని, రాగిబావి, పనకబండ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మురక కాల్వలు, సీసీ రోడ్లు నిర్మించాలన్నారు. అనంతరం తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పానుగుల రమేష్, కూరపాటి రాములు, రాగిబావి ఉప సర్పంచ్ పానుగుల లక్ష్మి, టౌన్ కమిటీ సభ్యులు మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ, పిట్టల చంద్రయ్య, చింతకింద సోమరాజు, దడిపల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.